విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:7 | volume: 1 , Issue: 7 | సోమవారం 4 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## రాష్ట్రపతితో ప్రధాని మోదీ, అమిత్ షా వరుస భేటీ



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గంటల వ్యవధిలో భేటీ అయ్యారు. ఆదివారం మధ్యాహ్న సమయంలో మోదీ రాష్ట్రపతితో భేటీ అవ్వగా సాయంత్రం సమయంలో రాష్ట్రపతి భవన్లో అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విడివిడిగా ఒకేరోజున ప్రధాని, హెూంమంత్రి భేటీ అవ్వడం చర్చనీయాంశమైంది. రాష్ట్రపతితో వీరిద్దరూ ఏయే అంశాల గురించి చర్చించారన్న విషయం మాత్రం తెలియరాలేదు. కాగా.. జులై 21న మొదలైన వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఆగస్టు 12 వరకూ కొనసాగనున్న ఈ సమావేశాల్లో ప్రస్తుతం ఆపరేషన్ సిందూర్ పై చర్చహెూజరుగుతోంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు
## రేషన్ కార్డు వ్యవస్థలో చారిత్రాత్మక మార్పు



తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా రేషన్ కార్డు వ్యవస్థలో ఒక విప్లవాత్మక, చారిత్రాత్మక మార్పును తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. గతంలో రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని 80 శాతం మంది ప్రజలు తినలేదని, ఆ బియ్యం కోళ్ల ఫారాలు, రైస్ బిల్లులలో రీసైక్లింగ్ వెళ్లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాదిమంది ప్రజల కడుపు నింపాలని ఆలోచనతో రేషన్ కార్డు బియ్యం పంపిణీ ప్రక్రియలో సమూల మార్పులు చేపట్టి అందరూ తినే సన్నబియ్యాన్ని మనిషికి ఆరు కిలోల చొప్పున సరఫరా చేస్తున్నదని తెలిపారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ సర్కార్ ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, ఒక కుటుంబ సభ్యున్ని కూడా కార్డులో చేర్చలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామని అన్నారు. గత సర్కార్ హయంలో రాష్ట్రంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే తమ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చాక 8 లక్షల 64 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, ఇప్పుడు రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 98 లక్షల 59 వేలుగా ఉందని తెలిపారు.

మిగితా 6లో...

## ఈత సరదా ప్రాణం మీదకు తెచ్చింది




తెలంగాణ నుంచి వచ్చిన నలుగురు స్నేహితులు పాతాళ గంగ ప్రాంతాన్ని సందర్శించేందుకు శ్రీశైలానికి వచ్చారు. స్నానం చేసేందుకు కృష్ణా నదిలో దిగారు. అయితే అనూహ్యంగా అందులో ఓ యువకుడు ప్రవాహంలో చిక్కుకొని కొట్టుకుపోయాడు. మిగిలిన స్నేహితులు అతన్ని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ప్రయత్నాలు ఫలించలేదు. అయితే సమీపంలో ఉన్న స్థానిక మత్స్యకారులు గమనించి వెంటనే తమ పడవలో యువకుడి దగ్గరకు చేరుకున్నారు. నీటిలో కొట్టుకుపోతున్న అతన్ని సాహసించి పట్టుకొని పడవలోకి లాగి ప్రాణాలు కాపాడారు. ఆ యువకుడిని అనంతరం ఒడ్డు వద్దకు తీసుకువచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. పర్యాటకుల కళ్లముందే జరిగిన ఈ ఘటన కొద్ది నిమిషాలు ఉద్రిక్తతను రేకెత్తించింది. మత్స్యకారుల చేసిన సాహసాన్ని పలువురు అభినందించారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడం ఊపిరిపీల్చుకున్నారు

# నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో 44 రోడ్లకు మహర్దశ




తెలంగాణలోని నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో రోడ్ల దుస్థితిపై ప్రభుత్వం దృష్టి సారించింది. గుంతలమయమైన రోడ్లను బాగు చేయడానికి రూ. 622 కోట్లతో 17 ప్యాకేజీలను సిద్ధం చేసింది. 537 కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. ఈ రహదారుల అభివృద్ధి పూర్తయితే ప్రయాణం సులభతరం అవ్వడమే కాకుండా, ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడుతుంది. ఈ రోడ్ల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఏ రాష్ట్రానికైనా అభివృద్ధికి ముఖ్య సూచికలు మంచి రహదారులే. కానీ గత కొన్నాళ్లుగా తెలంగాణలో చాలా రోడ్లు సరిగా నిర్వహణ లేక అధ్వానంగా మారాయి. ముఖ్యంగా నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోని రోడ్లు గుంతలమయమై వాహనదారులకు పెద్ద తలనొప్పిగా మారాయి. ఈ సమస్యను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం, రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధి, విస్తరణ కోసం 17 ప్యాకేజీలను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా.. నల్గొండ సర్కిల్ పరిధిలోని ఈ రెండు జిల్లాల్లోని రోడ్లను రెండు ప్యాకేజీలుగా విభజించి అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. 537.78 కి.మీ. రోడ్లకు రూ. 622 కోట్లు..నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో మొత్తం 44 రోడ్లను గుర్తించారు. ఈ రోడ్లు మొత్తం 537.78 కిలోమీటర్ల పొడవు ఉన్నాయి. వీటి మెరుగైన ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి సుమారు రూ. 622 కోట్లతో అంచనాలను తయారు చేశారు. ఈ పనులను హ్యామ్ పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ పద్ధతిలో నిర్మాణ సంస్థ కొంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టి, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం వాయిదాల పద్ధతిలో చెల్లిస్తుంది. ఇది పనుల నాణ్యతను, వేగాన్ని పెంచడానికి సహాయపడుతుంది. రెండు జిల్లాల్లో ఎక్కువగా రద్దీ ఉండే, బాగా పాడైపోయిన రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ రెండు ప్యాకేజీలలో భాగంగా అభివృద్ధి చేయనున్న కొన్ని ముఖ్యమైన రోడ్లు ఇక్కడ ఉన్నాయి.

మిగితా 6లో...

## పదో తరగతి, ఇంటర్ అర్హతతో
# రైల్వేలో 3115 ఉద్యోగాలు





ఈస్టర్న్ రైల్వే కోల్‌కతా.. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 3,115 అప్రెంటీస్ ఖాళీలను భర్తీ చేయనుంది. ఫిట్టర్, వెల్డర్, మెకానికల్, మెషినిస్ట్, కార్పెంటర్, పెయింటర్, లైన్‌మెన్, వైర్‌మెన్, ఆర్ఈఎఫ్ ఏసీ మెకానిక్, ఎలక్ట్రీషియన్.. విభాగాల్లో ఈ ఖాళీలను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 14, 2025వ తేదీ ఉదయం 11 గంటల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.ఖాళీల వివరాలు..హౌరా డివిజన్ పోస్టుల సంఖ్య: 659,లిలువా వర్క్‌షాప్ పోస్టుల సంఖ్య: 612,సీల్డా డివిజన్ పోస్టుల సంఖ్య: 440,కాంచ్రపార వర్క్‌షాప్ పోస్టుల సంఖ్య: 187,మాల్డా డివిజన్ పోస్టుల సంఖ్య: 138,అసన్‌సోల్ డివిజన్ పోస్టుల సంఖ్య: 412,జమలాపూన్ వర్క్‌షాప్ పోస్టుల సంఖ్య: 667,పోస్టులను అనుసరించి పదో తరగతితోపాటు సంబంధిత విభాగంలో ఇంటర్, ఐటీఐలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి తప్పనిసరిగా 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా ఆగస్టు 14, 2025వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. సెప్టెంబర్ 13, 2025వ తేదీ రాత్రి 11.59 గంటలకు ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణకు తుది గడువు ముగుస్తుంది. దరఖాస్తు సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు తప్పనిసరిగా రూ.100 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే విద్యార్హతల్లో సాధించిన మెరిట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఇతర వివరాలు ఈ కింది అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోండి.

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం



ఆపరేషన్ సిందూర్ తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారణాసిలోని సేవాపురిలోని బనౌలి గ్రామంలో రూ.2,183.45 కోట్ల విలువైన 52 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. పలు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, రైతుల ఖాతాల్లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద 20వ విడతను విడుదల చేశారు. బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆపరేషన్ సింధూరం సైనికుల పరాక్రమానికి నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రూపంలో దేశంలోని 10 కోట్ల మంది రైతు సోదరసోదరీమణుల ఖాతాలకు 21 వేల కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. కాశీ నుండి డబ్బు వెళ్ళినప్పుడు, అది స్వయంచాలకంగా మహాదేవుడి ప్రసాదంగా మారుతుంది" అని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారి కాశీకి వచ్చానని ప్రధాని మోదీ అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి ఘటనతో నా హృదయం బాధతో నిండిపోయిందన్నారు. అప్పుడు బాధిత కుటుంబాలన్నీ ఈ దుఃఖాన్ని భరించే ధైర్యాన్ని ఇవ్వాలని కాశీవిశ్వనాథ్‌ను ప్రార్థిస్తున్నానన్నారు. నా బిడ్డల సిందూర్‌కు ప్రతీకారం తీర్చుకుంటానని, చేసిన వాగ్దానం నెరవేరింది. మహాదేవ్ ఆశీర్వాదంతోనే ఇది సాధ్యమైంది." అని ప్రధాని తెలిపారు.

## ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్
## కీలక సమావేశం వాటిపైనే చర్చ



ఎర్రవల్లి ఫాంహౌస్‌లో బీఆర్ఎస్ నేతలతో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ అయ్యారు. మాజీ మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కేసీఆర్ సమావేశమయ్యారు. కాళేశ్వరం నివేదిక, స్థానిక ఎన్నికలపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. గత గురువారం కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. కేసీఆర్.. ఎర్రవల్లి నివాసంలో ఆ పార్టీ నేతలతో సుదీర్ఘంగా భేటీ అవుతున్నారు. ఈ సమావేశాల్లో కీలక అంశాలపై చర్చించడంతో పాటు పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తున్నారు. మరో వైపు, ఉద్యమ పార్టీగా ప్రస్థానం ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేళ్లపాటు అధికారంలో కొనసాగి ప్రస్తుతం ప్రతిపక్ష పాత్రకు పరిమితమైన బీఆర్ఎస్ కొత్త తరానికి చేరువ అయ్యేందుకు అనుసరించాల్సిన వ్యూహానికి పదును పెడుతోంది. తెలంగాణ అస్తిత్వ పోరాటాలు, రాష్ట్ర సాధన ఉద్యమంలో బీఆర్ఎస్ పాత్ర, నదీ జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన ఆవశ్యకత తదితరాలను విద్యార్థులు, యువతకు నూరిపోయాలని భావిస్తోంది. టీఆర్ఎస్‌గా అవిర్భవించి గత 25 ఏళ్లుగా బీఆర్ఎస్ సాగిస్తున్న ప్రస్థానం, ఉద్యమ నాయకుడిగా, ప్రభుత్వాధినేతగా కేసీఆర్ చేసిన కృషిని వివరించాలని భావిస్తోంది.

# పల్లె లక్ష్మణ్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 3 మన వార్త ప్రతినిధి అంతోని**: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె లక్ష్మణ్ గౌడ్ జన్మదినం సందర్భంగా, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ మరియు కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్ కలిసి ఆయన్ని కలసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పల్లె లక్ష్మణ్ గౌడ్ పార్టీ అభివృద్ధి, ప్రజా సేవలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అందరం కలసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పల్లె లక్ష్మణ్ గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా శ్రేయోభిలాషుల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.అందరూ కలిసి ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలనిహౌఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీముఖ్య కార్యకర్తల సమావేశం



**గంభీరావుపేట . ఆగస్టు 3 మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉన్న నాయకులు గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దొమ్మాట నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి బిసి అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి హాజరైనారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇచ్చిన గ్యారెంటీలకు పథకాలతో పాటు అదనంగా ప్రజల శ్రేయస్సుకోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు,స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రజల్లోకి ప్రతి గడపకు తీసుకెళ్లాలని దిశ నిర్దేశించారు,మరియు పార్టీ కార్యకర్తల అభిప్రాయాల సూచనలు సలహాలు పరిగణంలోకి తీసుకోవడం జరిగిందన్నారు ఇట్టి విషయాలను పై అధికారులకు చేరువేసే బాధ్యత మాపై ఉందని కార్యకర్తలకు దీమ వ్యక్తం చెశారు, రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలకు తగిన గుణపాఠం తెలపాలని కార్యకర్తలను కోరారు, ఇట్టి కార్యక్రమంలో అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ హోదాలో ఉన్న నాయకులు క్రియాశీల నాయకులు కార్యకర్తలు తదితరులుహౌపాల్గొన్నారు

# దేవనార్ స్కూల్ ఫర్ బ్లైండ్‌లో హనుమాన్ చాలీసా కార్యక్రమంలో మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 3 మన వార్త ప్రతినిధి అంతోని** : స్నేహితుల దినోత్సవం సందర్భంగా బేగంపేట్‌లోని దేవనార్ స్కూల్ ఫర్ బ్లైండ్‌లో ప్రత్యేక హనుమాన్ చాలీసా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ హాజరయ్యారు.అంధుల కోసం ఏర్పాటు చేసిన ఈ విద్యాసంస్థను వీరిద్దరూ సందర్శించి, వ్యవస్థాపకులు సాయిబాబా గౌడ్ జ్యోతిలను అభినందించారు.హనుమాన్ చాలీసా మల్కాజ్గిరి భక్తమండలి నిర్వాహకులు ఫణి బృందం, నాగేశ్వరరావు, శివకృష్ణ, రాకేష్ తదితరులు పిల్లలలో భక్తి భావం పెంపొందించి ఆత్మస్థైర్యం కలిగించడం గొప్పదని ఎమ్మెల్యేలు అభినందించారు.పిల్లలతో సంభాషించి వారికి ఉత్సాహాన్ని కలిగించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, పలువురు భక్తులు, సమాజ సేవకులు తదితరులుహౌపాల్గొన్నారు.

# మచ్చబొల్లారం మార్కెట్ డ్రైనేజ్ సమస్యపై ఎమ్మెల్యేకు వినతిపత్రం



**-ఎం ఎం ఆర్ యూత్ వింగ్ మైనారిటీ ఇంచార్జ్ మహమ్మద్ జావిద్ ఆధ్వర్యంలో ప్రజల వినతి..**

**మల్కాజ్గిరి జిల్లా మన వార్త ప్రతినిధి అంతోని:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చబొల్లారం మార్కెట్ పరిసర ప్రాంత ప్రజలు డ్రైనేజ్ సమస్యలు మరియు నీటి పైప్‌లైన్ లీకేజీ సమస్యలపై ఎంఎంఆర్ యూత్ వింగ్ మైనారిటీ 133 డివిజన్ ఇంచార్జ్ మహమ్మద్ జావిద్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలుసుకుని సమస్యలను వివరించారు.మార్కెట్‌లో డ్రైనేజ్ నిలిచిపోవడం వల్ల దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ప్రజలు తెలిపారు.నీటి పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీటి వృథా, కాలుష్యం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వివరిస్తూ తక్షణ పరిష్కారం కోరారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోడోలి రమేష్, మహమ్మద్ జావిద్, అఫ్జల్, అజార్, ఫరూక్ ఉద్దీన్, ప్రసాద్, ఢిల్లీ పరమేష్,స్థానికులు తమ సమస్యలపై స్పందించి సహకరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలుహౌతెలిపారు.

# గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమం



**గంభీరావుపేట. ఆగస్టు 3 మనవార్త ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ భాగంగా నేడు గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల చేసి కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలు విడుదల చేసి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచలేని చేతగాని ప్రభుత్వాన్ని మరియు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6గ్యారెంటీలు 420 హామీలతో ప్రజా పాలన అంటూ గద్దెనెక్కి 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను మరచి గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసిన కమిషన్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓడించడమే బిజెపి నాయకుల ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు బిద్ది నర్సింలు కోశాధికారి నాగరాజుగౌడ్ సీనియర్ నాయకులు రాజు గౌడ్ గంట అశోక్ రాజేందర్ రెడ్డి డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ భాస్కర్ నాయక్ శ్రీనివాస్ చారి నర్సింలు బాలయ్య ప్రశాంత్ నరేష్ నవీన్ రాజిరెడ్డి శ్రీనివాస్ రమేష్ నారా గౌడ్ పూర్ణచందర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సార్ కళాశాల విద్యార్థిని అనుమానస్పద మృతి




**-ఘటనా స్థలంలో లభ్యమైన సూసైడ్ నోట్..**

**-కళాశాలలో చేర్చే ముందు ఒకసారి ఆలోచించాల్సింది అంటూ లేఖ....**

**హనుమకొండ ఆగస్టు 03(మనవార్త ప్రతినిధి)**:హనుమకొండ నయీమ్‌నగర్‌లోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో చదువుతోన్న విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెంది కలకలం రేపింది.మంచిర్యాల జిల్లాకు చెందిన మిట్టపల్లి శివాని (16) ఎం.పి.సి మొదటి సంవత్సరం విద్యార్థినీ,కళాశాల ప్రాంగణంలోనే మృతిచెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా కళాశాల యాజమాన్యం నేరుగా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి మార్చురీకి తరలించింది.ఈ చర్య పై శివాని కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థులలోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఘటనాస్థలంలో ఒక సూసైడ్ నోట్ లభించింది.అందులో కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాల్సిందిలే అంటూ శివాని తన మనోవేదనను వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.ఈ లేఖతో మరింత అనుమానాలు ముదిరాయి.పూర్తి విషయాలను వెలికితీసేందుకు పోలీసులు విచారణ ప్రారంభించారు.కళాశాల యాజమాన్యం నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు.విద్యార్థి సంఘాలు,తల్లిదండ్రులు ఈ ఘటనపై సీరియస్ గా స్పందిస్తూ,నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజ్



**రామయంపేట ఆగస్టు 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకున్నట్లయితే వ్యాధులు దరి చేరకుండా మంచి ఆరోగ్యం మన సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టర్ దంపతులు సైకిల్ పై 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి రామాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ అకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్ట పర్యవేక్షణకు కలెక్టర్ కార్యాలయంలో సీసీ కెమెరాల ద్వారా నిగా పెట్టమన్నారు, వైద్యాధికారులు సిబ్బంది అందరూ కూడా సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటూ వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మలేరియా కేసులు నమోదు కాలేదని, తక్కువ మొత్తంలో నమోదైన డెంగ్యూ , ప్రమాద స్థాయి కేసులు ఎక్కడ లేవన్నారు, ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీళ్లు నిలువ లేకుండా చూసుకుంటున్నట్లయితే ప్రజలందరూ సురక్షితంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చు అన్నారు.రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల తక్కువ మొత్తంలో ప్రసవాలు జరుగుతున్నాయని గుర్తించడం జరిగిందని తొందర్లోనే గైనకాలజిస్ట్ పోస్టును భర్తీ చేసి అధిక మొత్తంలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి అన్ని రకాల మౌలిక మౌలిక వసతులతో నిష్ణాతులైన వైద్య నిపుణులు సిబ్బందితో రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు, ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు రామాయంపేట ఆసుపత్రిలో వసతులపై ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులుహౌపాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపించిషిప్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,నాగరాజు



**హనుమకొండ ఆగస్టు 03(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 11 వ తెలంగాణ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ అండర్ 20 లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు .ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పరుగు పందెం,లాంగ్ జంప్,హై జంప్ క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు.5000 మీటర్లలో పరుగు పందెంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో గెలుపొందిన బాల బాలికల క్రీడాకారులను బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.రానున్నా రోజులలో వరంగల్ క్రీడా రంగానికి హబ్ గా మారుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానికంగా ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం.జిల్లాలో క్రికెట్ స్టేడియం,క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి.ఈ సంవత్సరం నుంచే క్రీడా తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం.ఈ ప్రభుత్వం విద్యా,వైద్యం,వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడా రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది.క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయించింది.ముఖ్యమంత్రి కి క్రీడలంటే మక్కువ ఎక్కువ.మా హయాంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటు జరగడం చాలా సంతోషంగా ఉంది.వరంగల్ వేదికగా రాష్ట్ర స్థాయి క్రీడలకు నిర్వహించడం అభినందనీయం,స్థానికంగా ఎటువంటి అవసరం ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాను.రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అశోక్,సారంగం క్రీడా ప్రతినిధులు,అధికారులు,వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు తదితరులుహౌపాల్గొన్నారు.

# కంటోన్మెంట్ నియోజకవర్గం అన్న నగర్‌లో బోనాల జాతర ఘనంగా



**కంటోన్మెంట్ ఆగస్టు 3 మన వార్త ప్రతినిధి అంతోని** : కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్న నగర్లో బోనాల పండుగ జాతర ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బాలం రాయి, అన్న నగర్‌లోని పోచమ్మ, మహంకాళి, రేణుక ఎల్లమ్మ, బీరప్ప దేవాలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి దర్శనాలు చేసుకున్నారు.భక్తుల తాకిడితో దేవాలయాలు కిక్కిరిశాయి.సంప్రదాయ బోనాలు, శోభాయాత్రలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భక్తులతో కలసి పూజలు చేసి అమ్మవారి కటాక్షం కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జల నాగేష్, టి.ఎన్. శ్రీనివాస్, అనిత ప్రభాకర్, సాయికిరణ్, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, ఉస్మాన్, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.భక్తులు అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు శ్రద్ధాభక్తులతో బోనాలుహౌసమర్పించారు.

## నిరుపేదలకు అండగా సానిక్షా ఫౌండేషన్ సేవలు



**చిన్న శంకరంపేట ఆగస్టు 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామాని కి చెందిన ముంద్రాతి లక్ష్మి పక్షవాత వ్యాధితో బాధపడుతుంది. ఒకరి సహాయం లేనిదే నడవలేని పరిస్థితిలో ఉన్నది. ఈ విషయం తెలుసుకున్న సానిక్షా ఫౌండేషన్ చైర్మన్ డా.శివ, వీ కెన్ మేక్ ఏ చేంజ్ టీం అధ్యక్షుడు భార్గవ్ ఆర్యన్ సహకారంతో ఆదివారం వీల్ చేరుని అందించారు. భవిష్యత్తులో అన్ని విధాల ఆదుకుంటామని వారికి భరోసాని కల్పించారు, ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్, పృథ్వీరాజ్, సురేష్ గౌడ్, నర్సింలు, సిద్దు, సత్యం, సాయిబాబా తదితరులుహాపాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ వ్యాయామం ఎంతో అవసరం




**నిజాంపేట ఆగస్టు 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ఆరోగ్యవంతమైన జీవితానికి వ్యాయామంతో పాటు యోగ ఎంతో అవసరమని యోగా శిక్షకులు గుడ్ల శ్రీకాంత్ అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలోని ఓపెన్ జిమ్ లో ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులకు ఆదివారం రామాయంపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అలోవెరా జ్యూస్, లయన్స్ క్లబ్ కార్యదర్శి జీడి తిరుపతి గౌడ్ సహకారంతో డ్రై ఫ్రూట్స్ మొలకలను అందించారు. ఉరుకుల పరుగుల జీవితాలలో ఆరోగ్యవంతులుగా ఉండేందుకు వ్యాయామం యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రోజు తినే ఆహారం కాకుండా ఆరోగ్యవంతమైన డ్రై ఫ్రూట్స్ మొలకలను తిన్నట్లయితే ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రతి ఆదివారం ఓపెన్ జిమ్ లో దాతల సహకారంతో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి జిపి స్వామి, లయన్స్ క్లబ్స్ మెంబర్ నాయిని వెంకటేశం, బట్ట మహేష్,చీకోటి వెంకటేశం,జీడి యాద గౌడ్,చంద్రకాంత్ గౌడ్, బజార్ శ్రీనివాస్ గౌడ్,వినయ్ం గౌడ్, ప్రశాంత్ గౌడ్,రంజిత్ గౌడ్,తిరుపతి, నాగరాజు, బాల్ నర్సింలు,తదితరులుహాపాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మచ్చ రమేష్ కు దేశభక్తి జన్ బెస్ట్ అవార్డు




**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (యం) మండలం సర్వేపల్లి గ్రామానికి చెందిన మచ్చ రమేష్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అనుకున్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం రోజు రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో రమేష్ ను అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తేనేటి కృష్ణ ప్రసాద్ , బాపట్ల ఎంపీ సెంట్రల్ స్పీకర్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు వి. మధు సూదన్ చారి , ఎమ్మెల్సీ మాజీ ఎంపీ వి హనుమంతరావు , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రెస్ అకాడమీ చైర్మన్ సత్యనారాయణ , సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ మినగా గోపి పరమేశ్వర్లు , న్యాయ వాదులు , రాజకీయ నాయకులు , పలు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తదితరులుహాహాపాల్గొన్నారు.

## రైలుబడి పాఠశాలకు ప్రింటర్ అందజేత




**ఇల్లంతకుంట ఆగస్టు 03 (మనవార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో రైలుబడి ఎంపీపీ ఎస్ (ఎస్సీ కాలనీ) పాఠశాలకు రూ.15,వేల విలువగల కెనాన్ ప్రింటర్ ను కీర్తిశేషులు బూర్ల లస్మవ్వ జ్ఞాపకార్థంగా అందజేశారు.లస్మవ్వ కుమారుడు బూర్ల శంకర్,కోడలు బూర్ల సుజాత త్రిపాటి,మనవడు బోర్ల నిక్షిత్ కలిసి ఆదివారం ఈ ప్రింటర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బద్దం రవీందర్ రెడ్డి కి అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనువోజు రాజు,మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్,న్యాత అశోక్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.అదే వేదికపై,వారి సహకారంతో పాఠశాల ఆవరణలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ క్యాంప్ లో విద్యార్థులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యహాసేవలుహాపొందారు.

## నిజాంపేట్ మున్సిపల్ అధికారులు చిరువ్యాపారులపై దౌర్జన్యని సిపిఐ పూర్తిగా ఖండిస్తుంది




**-సిపిఐ బాచువల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్...**

**నిజాంపేట్,ఆగస్టు 3(మన వార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్లో మున్సిపల్ అధికారులు పేద ప్రజలు, చిరువ్యాపారులు, నోరులేని ప్రజల పై చేసిన దౌర్జనానికి వెతిరేకంగా ప్రగతి నగర్ ఏనుగు బొమ్మల చౌరస్తా వద్ద నిరసన సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నోరులేని పేద ప్రజలు, చిరువ్యాపారాల పై మున్సిపల్ అధికారులు చేసిన దౌర్జన్యని సిపిఐ పార్టీగా పూర్తిగా ఖండిస్తున్నాము అని అన్నారు. ఒక వైపు రత్నదీప్, మోర్ లాంటి సూపర్ మార్కెట్లు రోడ్డు పై ఆడంగా బైక్లు, కార్లు పెట్టిన, వైన్స్ షాప్ల ముందు బైక్లు పెట్టి రోడ్డుకు ఆడంగా పట్టిన మున్సిపల్ అధికారులు పట్టించుకోరు కానీ పేద ప్రజలు, చిరువ్యాపారాలు చెట్టు చాటున ఒకబండి పెట్టుకొని పండ్లు, పువ్వులు అమ్ముకుంటే వారి పై దౌర్జన్యం చేస్తారు అని గుర్తుచేశారు. రాజీవ్ గృహ కల్ప నుండి రాజధాని స్కూల్ కి వెళ్లే దారిలో సర్వే నెంబర్- 90,94 కొత్తగా రోడ్డును ఆక్రమించు కామర్షల్ షాపులు వేశారు అని మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన అటు వైపు చూడటం లేదు అని అన్నారు. కనుక చిరువ్యాపారుల పై వెంటనే ఆపాలని లేని పక్షంలో చిరువ్యాపారులని ఐక్యం చేసి మున్సిపల్ కార్యాలయని ముట్టడిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాస్తగిరి, ఇమ్రాన్, పాషా, రామారావు తదితరులుహాపాల్గొన్నారు.

## వివిధ కాలనీ వాసులు, పలు సమస్యలపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి వినతిపత్రం అందజేత



**నిజాంపేట్, ఆగస్టు 3(మన వార్త ప్రతినిధి రాజు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్,దేవభూమి నగర్,పి పి నగర్,చిత్తర్మ దేవి నగర్, నిజాంపేట్ లోని పలు కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి వాళ్ళ కాలనిలలో గత కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి వాళ్ళ సమస్యను పరిష్కరించాలని కోరారు.లిఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్, దేవభూమి నగర్, పి పి నగర్, చిత్తర్మ దేవి నగర్, నిజాంపేట్ లోని పలు కాలనీవాసుల డ్రైనేజీ, రోడ్ల సమస్యను అతిత్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయ కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంక్షేమా సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులుహాపాల్గొన్నారు.

## ఆర్ . కె ఎంట్రప్రెస్స్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**దుండిగల్, ఆగస్టు 3(మన వార్త ప్రతినిధి రాజు)**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ చౌరస్తాలో ఎస్ .రాంబాబు నూతనంగా ఏర్పాటు చేసుకున్న "ఆర్ . కె ఎంట్రప్రెస్స్" ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, ఎన్ ఎం సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మైనారిటీ నాయకులు అంజాద్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అది రెడ్డి, ప్రశాంత్ రెడ్డి మరియు తదితరులుహాపాల్గొన్నారు.

## రోటరి క్లబ్అఫ్ ఇన్ భద్ర సారపాక 24వ ప్రమాణ స్వీకారం



**బూర్గంపాడు /మనవార్త:**

రోటరి క్లబ్ అఫ్ ఇన్ భద్ర సారపాక 24వ ప్రమాణ స్వీకార కార్యక్రమం కళాభారతి ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐటీసీ పి ఎస్ పి డి, భద్రాచలం యూనిట్ హెడ్ రోటేరియన్ శైలేందర్ కుమార్ సింఘ్ హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించి, రోటరి సేవల పట్ల తమ ప్రశంసలు వ్యక్తం చేశారు. గౌరవ అతిధి మరియు ఇన్స్టలేషన్ ఆఫీసర్ గా రోటరీ జిల్లా గవర్నర్ రోటేరియన్ రామ్ ప్రసాద్ నూతన అధ్యక్షులు రోటేరియన్ కునిశెట్టి రాంబాబుకి, కార్యదర్శి రోటేరియన్ చాంద్ బాషాకి, కోశాధికారి మరియు బోర్డు అఫ్ డైరెక్టర్స్ అయినటువంటి రోటేరియన్స్ జీవన్ కుమార్, సాయిరాం, చంగల్ రావు, చంద్రశేఖర్ యాగీ, రంజిత్ కుమార్, గోవిందరావు, తిరుపతి రావు, ప్రతాప్ కుమార్, డా. విజయ్ కుమార్, ప్రఫుల్ల కుమార్, మురళీధర్, మహేష్, శివరామకృష్ణన్, మురళి కృష్ణ, డేవిడ్ ఒలివర్, సౌరవ్ ముఖేర్జీ మరియు విశాల్ చేప్రమాణ స్వీకారం చేయించి అధికార బాధ్యతలు అప్పగించారు. సభ్యుల నియామక అధికారి (ఇండక్షన్ ఆఫీసర్) గా అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్ మహాలక్ష్మి నూతనసభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి క్లబ్లోకి ఆహ్వానించారు. సమావేశాన్ని సమర్థవంతంగా నిర్వహించిన నూతన అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి మరియు కార్యవర్గ సభ్యుల పట్ల హాజరైన వారందరూ ప్రశంసలు తెలిపారు. అదేవిధంగా రోటరాక్ట్ క్లబ్ నూతన కార్య వర్గ సభ్యులుగా ప్రెసిడెంట్ రోటరాక్టర్ విద్యావాణి, కార్యదర్శి మల్లికార్జున్ మరియు క్లబ్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం చేసి క్లబ్ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం మహిళాసమితి వారి చేతుల మీదుగా బూర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వా పాఠశాలలో చదివి ప్రతిభ కనపరిచిన 12 మంది విద్యార్థులకి పదివేల రూపాయల చొప్పున స్కాలర్షిప్స్ ఇవ్వటం జరిగింది. అలాగే రోటరీ జిల్లా గవర్నర్ పర్యటనలో భాగంగా మొక్కలు నాటడం మరియు వికలాంగులకు వీల్ చైర్స్ డొనేషన్ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటీ సభ్యులు ఇమ్మీడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ డి వి ఏం నాయుడు, శ్యామ్ కిరణ్ , భాస్కర్ , జయంత్ కుమార్ దాస్, జగదీష్ తమక్, మనోజ్ చంద్రన్, డి పి రాయ్, పిడిజి శంకర్ రెడ్డి, దుర్గాప్రసాద్ పాకాల, యూ వి రావు, సత్యనారాయణ, వంశీకృష్ణ, తదితరులుహాపాల్గొన్నారు.

## సింగభూపాలెంప్రాజెక్టు కుడి కాలువ మరమ్మతులు చేపట్టండి



**– రైతు సంగం జిల్లా నాయకులు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 3( మన వార్త ప్రతినిధి)**

సింగభూపాలేం ప్రాజెక్టు కుడి కాలవ సిల్టు తీసి మరమ్మత్తులు చేపట్టాలని, కాలువలో గడ్డి చెత్తాచెదారం తో అల్లుకుపోయి నీళ్లు పొలాలకి వెళ్ళని పరిస్థితి ఏర్పడింది చెరువులో నీళ్లు వదిలే సమయానికి కూడా ఇరిగేషన్ అధికారులు నేటికీ కాలవ మరమ్మతులు చేయలేదు, తక్షణమే కాలవ మరమ్మతులు చేయాలని రైతు చివరి పొలం వరకు నీళ్లు అందేలా చూడాలని రైతు సంఘం సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కాల్వ పరిశీలించి డిమాండ్ చేయడం జరిగింది కాలువ మరమ్మతులు విషయంలో అధికారులు జాప్యం చేస్తే రైతులను,కూడగట్టుకుని ధర్నా చేస్తామని రైతులు, రైతు సంఘం నాయకులు పుల్లయ్య బచ్చల కూర శీను కసన బోయిన ప్రసాద్ మరియు తదితరులుహౌహెచ్చరించారు

## స్వర్ణగిరి పద్మావతి అమ్మవారికి పంచామృతాభిషేకాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ యాదాద్రి తిరుమల పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం రోజు శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్యార్చనలు పూర్తయిన తర్వాత నవ కలశ పూర్వక వంచామృతాభిషేకాలలను నిర్వహించారు. ఉదయం 9 గంటలకు లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హోవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి మండపంలో వేద మంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి వారి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీవారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరు వీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7:30 లకు శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ ఆలయ అర్చక స్వాములు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలుహౌతెలిపారు.

## ఇల్లంతకుంట ఆర్.ఎం.పీ,పి.ఎం.పి అసోసియేషన్ ఎన్నికలు పూర్తి



**ఇల్లంతకుంట, ఆగస్టు 03 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని ఆర్ఎంపీ లు – పి.ఎం.పి ల అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం శాంతియుతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో దుద్దెడ రాజు గౌడ్ మండల అధ్యక్షుడిగా,జగ్గీ రాజు ప్రధాన కార్యదర్శిగా,వెంకటస్వామి క్యాషియర్‌గా గెలుపొందారు. ఎన్నికల అనంతరం కొత్తగా ఎన్నికైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి మల్లయ్య,రేపాక కనకయ్య,వోల్లాల రాజు,ఆంజనేయులు,కూణబోయిన కనకయ్య,పల్లె లక్ష్మణ్,మల్లారెడ్డి,గరిగే లక్ష్మణ్,ఏనుగుల నాగరాజు,మల్లయ్య,రాజు,వినోద్ తదితరులుహౌపాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా మున్నూరు కాపులను గెలిపించుకోవాలి



**జమ్మికుంట, ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకతీతంగా మున్నూరు కాపు కుల సోదరులను గెలిపించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో దుబ్బ మల్లన్న దేవస్థానం ఆవరణలో మున్నూరు కాపు కుల బంధువుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తోట లక్ష్మణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రాజేందర్ లను ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బాంధవులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ , నాయకులు ఆకుల రాజేందర్ పటేల్ పటేల్, పొనగంటి సారంగం, కాసర్ల రాములు, మర్రి అవినాష్, పంతాటి రవీందర్ , మర్రి తిరుపతి ,పొనగంటి రవీందర్, పొనగంటి శ్రీధర్ , చంద మహేందర్, ఆకుల పోశయ్య, పూరెల్ల రాకేష్ తదితరులుహౌపాల్గొన్నారు.

## సమస్యల వలయంలో ఎస్సీ బాలుర హాస్టల్



**–గోపాల్పూర్ ఎస్సీ బాలుర వసతి గృహం లో విద్యార్థుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది...**

**–ఎవరు చెప్పినా వినని హాస్టల్ వార్డెన్..**

**ఎల్కతుర్తి ఆగస్టు 3( మన వార్త ప్రతినిధి)** హాస్టల్ సమస్యలపై, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన వారిపై హాస్టల్ వార్డెన్ మాటలతో ఎదురుదాడి..ఎల్కతుర్తి మండలం లోని గోపాల్పూర్ గ్రామంలోని ఎస్సీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరుకోవడంతో, వర్షాకాలం కావడం వలన విద్యార్థులు భయాందోళన గురవుతున్నారు.. అపరిశుభ్రమైన టాయిలెట్స్ వలన విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు..హాస్టల్ సమస్యలపై విద్యార్థులకు కావలసిన వసతులపై సంబంధిత అధికారి హాస్టల్ వార్డెన్ గారితో మాట్లాడితే, మీకు సంబంధం లేదని నిర్లక్ష్యమైన సమాధానం చెబుతున్నారు.. విద్యార్థులకు సంబంధించిన ఆట సామాగ్రి మరియు వ్యాయామానికి సంబంధించిన మెటీరియల్ సమకూర్చండి అని అడిగితే స్టోర్ రూమ్ లో ఉన్నాయని, ఉంటే చూపించండి సార్, విద్యార్థులకు ఇవ్వండి అని అడిగినందుకు, మీకు చూపించవలసిన అవసరం లేదని ఎదురు దాడి చేశారు..విద్యార్థులకు త్రాగడానికి మినరల్ వాటర్, తినే ఆహారం సన్న బియ్యం అందిస్తున్నారా లేదా అని వంటగదిని విద్యార్థుల సమక్షంలో పరిశీలన చేసినందుకు , వార్డెన్ మీకు అవసరం లేదని మాటలతో ఎదురు దాడి చేస్తున్నారు..దళిత విద్యార్థులు చదువుకునే హాస్టల్స్ లో వసతులపై బాధ్యతగల సామాజిక కార్యకర్తలు, బాధ్యత గల మీడియా ప్రతినిధులు తెలుసుకునే ప్రయత్నం చేస్తే, మీకు అవసరం లేదని, మమ్మల్ని ప్రశ్నించడానికి మీరు ఎవరని, సంబంధిత వార్డెన్ వారికున్న రాజకీయ పలుకుబడితో ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారు..విద్యార్థులు చెప్పిన సమస్యలపై వార్డెన్ ను అడగగా, ప్రశ్నించిన వారిపైన, మీకు ఏంటి సంబంధం అని, మీకు అవసరం లేదని తప్పుడు ఆరోపణలు చేస్తూ, మాటలతో ఎదురుదాడి చేస్తున్నారు..ఇలాంటి అధికారులపై, ప్రభుత్వ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము..పేద విద్యార్థులు చదువుకునే ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించి వాటిని పరిష్కరించాలనిహౌకోరుతున్నాము..

## తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయు)జిల్లాకమిటీ సమావేశం విజయవంతం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆగస్టు 3( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో టీఎన్జీవో ఆఫీస్ భవనం నందు తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు కనకం శ్రీమన్నారాయణ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చల్లగుండ్ల సతీష్, జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళశంకర్ ,మూడు జిల్లాల ఇన్చార్జి సామల ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా చల్లగుండ్ల సతీష్ మాట్లాడుతూ ఈనెల ఆఖరిలో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యుల సమస్యలపై ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లాలో ఉన్నయూనియన్,జిల్లాకమిటీ ,డివిజన్,మండల స్థాయిసభ్యులుహాజరు కావాలన్నారు ఈనెల చివరిలో సభ తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ,జిల్లా ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ ,పినపాక నియోజకవర్గం అధ్యక్షులు చెట్టి వెంకన్న,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బిట్ర సాయిబాబ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ జక్కుల సంపత్ కుమార్, పాల్వంచ మండల అధ్యక్షులు చెన్నబోయిన వెంకటేశ్వర్లుహౌపాల్గొన్నారు

## కీసర నూతన సీఐని సన్మానించిన ఎన్ బి ఎం ఐ జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్



**కీసర ఆగస్టు 03 (మన వార్త ప్రతినిధి)**

ప్రజల హక్కులను కాపాడడంలో పోలీసుల పాత్ర అమూల్యమని తెలియజేస్తూ, నూతనంగా కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అర్వపల్లి ఆంజనేయులను ఘనంగా సత్కరించారు నేషనల్ బంజారా మిషన్ ఇండియా (ఎన్ బి ఎం ఐ) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్. ఈ కార్యక్రమంలో కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో సేవలందిస్తున్న ఎస్సైలు లక్ష్మణ్, నాగరాజ్, హరి, వెంకటేష్‌లను కూడా శాలువాలతో సత్కరించి, వారి సేవలకు సంఘటిత సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, “పోలీసులు నిస్వార్థంగా పని చేస్తూ శాంతి భద్రతలను కాపాడుతున్నారు. ఈ సేవలను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి పౌరుని బాధ్యత. పోలీస్ వ్యవస్థను ప్రజలకు దగ్గర చేయాలంటే మానవీయతతో కూడిన పోలీసింగ్ అవసరం” అని పేర్కొన్నారు. ఈ సత్కార కార్యక్రమంలో ఎన బి ఎం ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మురళి నాయక్, దమ్మాయిగూడ బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు నాగేష్ గౌడ్, న్యాయవాది శ్రీనివాస్ నాయక్, జరుపల హరి నాయక్, మహేందర్ నాయక్, కే అక్షయ్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సీఐ ఆంజనేయులు, మాట్లాడుతూ“కీసర ప్రాంతంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడటానికి అన్ని విధాలా కృషి చేస్తాను. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నా, ధైర్యంగా పోలీసులను సంప్రదించాలి. మీ కోసం మేమున్నాం,”హౌఅనిహౌఅన్నారు.

## దివ్యాంగ పాఠశాలలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):**

సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో హ్యాపీ ఫ్రెండ్షిప్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్యంగ విద్యార్థులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ స్నేహం అనే పదం విశ్వాసానికి,నమ్మకానికి పునాది స్నేహమని, స్నేహాన్ని మించింది గొప్పది ఈ సృష్టిలో లేదని అన్నారు. దివ్యాంగ విద్యార్థులను స్నేహపూర్వకంగా, ప్రేమపూర్వకంగా, వాత్సల్యంతో, అనురాగంతో వారిని అక్కున చేర్చుకుని వారికి తగిన శిక్షణ నిస్తే వారు సంతోషంగా ఆ శిక్షణను స్వీకరిస్తారని చెప్పారు. ఆశ్రమంలో పని చేసే స్పెషల్ టీచర్స్, ఆయాలు, అటెండర్లు, పిల్లల తల్లిదండ్రులు,తదితర సిబ్బంది అందరూ స్నేహపూర్వక అమృతస్థాన్ని వారికి అందించి, వారి మనోవికాసానికి వారి అభివృద్ధికి పాటుపడాలనిహౌకోరారు.

# మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో తనిఖీలు



**వాజేడు ఆగస్టు 3 మనవార్త**

జూలై 28 నుండి ఆగస్టు 3 వ తేదీ వరకు మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యంలో ఆఖరి రోజు ఆదివారం రోజున జాతీయ రహదారి 163 పై ఛత్తీస్గాడ్ నుండి తెలంగాణ రాష్ట్రనికి వచ్చి పోవు వాహనాలను దుబ్బగూడెం,కడేకల్ గ్రామ సమీపంలో పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సివిల్,సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి ప్రతి వాహనన్నీ క్షుణంగా తనిఖీలు నిర్వహించారు.అనుమానితులను ఫింగర్ ప్రింట్స్ పరికరం ద్వారా చెక్హాొచేయడంహాొజరిగింది.

## సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ



**జగిత్యాల ఆగస్టు 3 మన వార్త ప్రతినిధి సాకేత**

జగిత్యాల జిల్లాకు చెందిన ఎనమిది మంది లబ్బిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1,60,000/- రూపాయలు విలువగల చెక్కులను ఈరోజు జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ,మాజీ పాక్స్ ఛైర్మన్ సాగి సత్యం రావు, వొళ్ళేం మల్లేశం, అల్లాల ఆనంద్ రావు,వొళ్ళాల గంగాధర్, దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము, కుడిక్యాల సర్వేశ్వర్ ,తేలు రాజు,ఆరవెల్లి లక్మన్,గంగిపెల్లి వేణుమాధవ్, తుమ్మ గంగాధర్,గంగిపెల్లి శేకర్,నీలి ప్రతాప్,గంగిపెల్లి పవన్ కుమార్,గాజుల శ్రీనివాస్, అజ్జర్, చెట్టే రమేష్ తదితరులుహాొపాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట,ఆగస్టు 03 (మన వార్త ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సభ్యులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రెస్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.స్నేహితుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ వేడుకలను ఏర్పాటు చేశామని నిర్వాహకులుహాొతెలిపారు.

## కేంద్ర మంత్రి నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం



**-సోమారంపేట గ్రామంలో సీసీ రోడ్డుకు భూమిపూజ..**

**ఇల్లంతకుంట,ఆగస్టు 03 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని సోమారంపేట గ్రామంలో స్మశానానికి వెళ్లే ప్రధాన రహదారిని సీసీ రోడ్డుగా మార్చే పనులకు భూమిపూజతో ఆదివారం ప్రారంభం చేశారు.ఈ అభివృద్ధి కార్యక్రమం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వారి నిధి సహాయంతో చేపట్టబడింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి మొత్తం రూ.1 కోటి 30 లక్షల నిధులు కేటాయించగా,అందులో భాగంగా సోమారంపేట గ్రామానికి రూ.5 లక్షలతో సీసీ రోడ్డును నిర్మిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాసం శ్రీనివాస్ రెడ్డి,మాజీ జిల్లా కార్యదర్శి దుద్దెడ రాజు,సీనియర్ నాయకులు పోరెడ్డి రఘుపతి రెడ్డి,కొత్త శ్రీనివాస్ రెడ్డి,మేక శ్రీనివాస్,శ్రీకాంత్,మల్లయ్య తదితరులుహాొపాల్గొన్నారు.

# ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, అధ్వర్యంలో అంబేద్కర్ స్మరణ కార్యక్రమం



**జగిత్యాల ఆగస్టు 3 మన వార్త ప్రతినిధి సాకేత**

జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి మాట్లాడుతూ ఈరోజు బడుగు, బలహీన వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం అవుతున్నారు అంటే అంబేద్కర్ చేసిన కృషి ద్వారానే సాధ్యమైందని అన్నారు. వారి జీవితాన్ని త్యాగం చేసి అణగారిన, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి రాజ్యాంగ బద్దంగా సాధించి చట్టరూపంలో కార్యరూపం సాధించుటకు అహర్నిశలు పాటుపడ్డారు. దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పని చేసిన వారి సేవలు అనిర్వచనీయమని ఆయన దూరదృష్టి వల్లనే ఈ రోజు బడుగు, బలహీన వర్గాలు పార్లమెంట్, శాసనసభ్యులు కాగలుగుతున్నారు అని స్మరించారు. ఇలాంటి కార్యక్రమం లో మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నిర్వాహకులు నల్ల శ్యామ్, మద్దెల నారాయణ, మేనేని రవిందర్ రావు, రాజకుమార్, సిరిసిల్ల వేణుగోపాల్, రాజ్ కుమార్, మనోజ్, కాయితి శ్రీనివాస్, ఆనంతుల కాంతారావు , తక్కళ్ళ దేవయ్య, బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య, కంటె అంజయ్య, దాసండ్ల కమలాకర్,జవ్వాజి శంకర్, చెటపెల్లి రాజనర్సు, నర్ర రాజేందర్, బియ్య శాంతయ్య, మూగల జలందర్, బత్తుల రాజేందర్, శ్రీపతి మనోహర్, గుంటూరు నారాయణరెడ్డి, సుద్దాల జలాదిశ్వర అంబేద్కర్ వాదులుహాొపాల్గొన్నారు.

# అగ్రహారం ఆలయ ఈవో నాగారపు శ్రీనివాస్కు స్వాతంత్ర దినోత్సవ సువర్ణ కంకణ అవార్డు



**వేములవాడ ఆగస్టు 03 ( మన వార్త ప్రతినిధి)**

అగ్రహారంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయం లో కార్యనిర్వాహణ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గోపాలరావుపల్లి గ్రామానికి చెందిన నాగారపు శ్రీనివాస్కు "స్వాతంత్ర్య దినోత్సవ సువర్ణ కంకణ అవార్డు" ప్రదానం చేశారు.లలిత కళా సమాఖ్య వారు నిర్వహించిన 31వ స్వాతంత్ర్య దినోత్సవ సువర్ణ కంకణ అవార్డు సంబరాలలో భాగంగా, హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో ఆగస్టు 3న నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేశారు.గ్రామీణ అభివృద్ధిలో చేసిన సేవలతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాల్లో శ్రీనివాస్ గారు చూపించిన కృషిని గుర్తించి ఈ అవార్డునుహాొప్రదానంహాొచేశారు.

## ఉగాది గోల్డ్ కిట్టి పార్టీ ఆధ్వర్యంలోస్నేహితుల దినోత్సవ వేడుకలు



**వేములవాడ ఆగస్టు 03 (మన వార్త ప్రతినిధి)**

ఉగాది గోల్డ్ కిట్టి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు స్నేహితుల బ్యాండ్ ను ధరించుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం స్నేహం యొక్క గొప్పతనం, ఆవశ్యకతను పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో కటుకం నాగరాజ్, చేపూరి సురేష్, కటుకం అశోక్, గుండు అశోక్, బొమ్మ శ్రీధర్, దెబ్బటి శ్రీను, దెబ్బటి నవీన్, సతీష్, కటకం శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, నరాల సంపత్, డాక్టర్ వెంకన్న, ఆమేటి శ్రీను, కొత్త అనిల్, బిక్కుమల్ల రాజు, దొంతుల శ్రీనివాస్ తదితరులుహాొపాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు

మొదటి పేజీ తరువాత...



గతంలో రెండు కోట్ల 81 లక్షల మందికి దొడ్డు రేషన్ బియ్యం పంపిణీ చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల 17 లక్షల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని అన్నారు.గతంలో మానకొండూరు నియోజకవర్గంలో 55 వేల కార్డులు ఉంటే ఆరు వేల కార్డులను కొత్తగా ఇచ్చామని అన్నారు. కొత్తగా మానకొండూరు నియోజకవర్గం లో 13,220 మందిని అదనంగా కార్డుల్లో చేర్చామని తెలిపారు. మానకొండూరు నియోజకవర్గాన్ని ఇరిగేషన్, ఇతర రంగాలలో ముందుకు తీసుకెళ్తామని, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచన మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో అన్ని విధాలా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ అసెంబ్లీ కాలంలోనే మానకొండూరు ముఖచిత్రాన్ని మారుస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్‌హాపాల్గొన్నారు

# రోడ్లకు మహర్దశ...

మొదటి పేజీ తరువాత...

మొదటి ప్యాకేజీలో ఉన్న అభివృద్ధి చేసే రోడ్లు... నల్గొండ-మహబూబ్‌నగర్, నల్గొండ-చౌటుప్పల్, నల్గొండ-కట్టంగూర్, మునుగోడు-చౌటుప్పల్, మునుగోడు-కొండాపూర్, ఇడికూడ-నారాయణపూర్, కచలపూర్-కిష్టాపురం, ఎంఎన్‌రోడ్డు-యాచారం (తుర్కపల్లి మీదుగా), ఎంఎన్ రోడ్డు-నాగార్జునసాగర్ రోడ్డు, నకిరేకల్-మూసీ (నోముల మీదుగా), కట్టంగూరు-ఈదులూరు, నకిరేకల్-గురజాల (కడపర్తి మీదుగా), కరుమర్తి-శాలిగౌరారం (ఆకారం), ఈదులూరు-తక్కెళ్లపాడు, తక్కెళ్లపాడు-మనిమద్దె రోడ్లు ఉన్నాయి.రెండో ప్యాకేజీలో రోడ్లు.. సాగర్ పీడీబ్ల్యూ రోడ్డు-రాజవరం, పడమటపల్లి-శ్రీశైలం రహదారి, మాడ్గులపల్లి-సాగర్, డిండి-దేవరకొండ (బాపనకుంట మీదుగా), కొత్తపల్లి-అంజపూర్ (ధర్మాతండా మీదుగా), కుక్కడం-పాములపహాడ్, బొత్తలపాలెం-రాగడప, ముకుందాపురం-తుమ్మడం, బరాఖత్‌గూడెం-కాగితా రామచంద్రపురం, కోదాడ-రివర్ రోడ్డు, రాగినిగూడెం-బరాఖత్‌గూడెం, శాంతినగర్-నడిగూడెం, హుజూర్‌నగర్ లింక్‌రోడ్డు, రింగ్ రోడ్డు, దురాజ్‌పల్లి- గరిడేపల్లి, హుజూర్‌నగర్- యాతవాకిళ్ల, కోదాడ-రివర్‌రోడ్డు, హుజూర్‌నగర్- మేళ్లచెరువు, దామరచర్ల-జాన్‌పహాడ్, సూర్యాపేట-నెమ్మికల్, గౌరారంతండా-నెమ్మికల్, మాదారం-చీదెళ్ల రోడ్లు ఉన్నాయి.ఈ రహదారుల అభివృద్ధి పూర్తయితే.. ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుంది. ఇది ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు, వాణిజ్య కార్యకలాపాలను, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాను కూడా సులభతరం చేస్తుంది. మొత్తంగా.. ఇది నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్థికాభివృద్ధికిహొదోహదపడుతుంది.

## రాత్రి భోజనం తర్వాత చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకోండి..!



ఇటీవలి కాలంలో చక్కెర వినియోగం బాగా తగ్గిపోయింది. చక్కెరకు బదులుగా చాలా మంది బెల్లాన్ని ఉపయోగిస్తున్నారు. బెల్ల తినడం వల్ల శరీరానికి చక్కెర కంటే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు సైతం చెబుతున్నారు. ప్రతిరోజూ రాత్రి భోజనం తరువాత చిన్న బెల్లం ముక్క తినడం వల్ల శరీరానికి అమృతంలా పనిచేస్తుందని అంటున్నారు. భోజనం తర్వాత బెల్లం తినడం వల్ల గ్యాస్, అజీర్ణం, అసిడిటీ వంటి కడుపు సమస్యలు తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట చిన్న బెల్లంముఖ్క తినడం వల్ల జలుబు, దగ్గు, కఫం వంటి వ్యాధులు కూడా తగ్గుతాయని అంటున్నారు. అంతేకాదు.. గ్లాస్ పాలలో బెల్లం వేసుకుని తాగితే శరీరానికి ఎక్కువ పోషకాలు అందుతాయని అంటున్నారు. బెల్లంలో సహజ ఫైబర్, ఎంజైమ్‌లను సమృద్ధిగా ఉంటాయి. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో ఉపయోగపడుతుంది. అంతే కాకుండా గ్యాస్ట్రిక్ రసాల ఉత్పత్తిని కూడా నియంత్రిస్తుంది. దీంతో గ్యాస్, గుండెల్లో మంట, అసిడిటీ వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. బెల్లం తినటం వల్ల గొంతుకు ఉపశమనం కలిగిస్తుంది. చిన్న బెల్లం ముక్క తినటం వల్ల శరీరం నుండి విష వ్యర్థాలను బయటకు పంపుతుంది. కాలేయం, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మీకు మలబద్ధకం సమస్య ఉంటే గనక తిన్న తర్వాత ఖచ్చితంగా బెల్లం తినండి. దీనిలో ఉండే సహజ లక్షణాలు ప్రేగుల పనితీరును మెరుగుపరుస్తాయి. బెల్లం ఐరన్‌కు మంచి మూలం. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు, రక్తహీనతతో బాధపడేవారు ఖచ్చితంగా బెల్లం తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు..బెల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు , ఖనిజాలు శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలను దరిచేరకుండా చేస్తుంది. చర్మ సౌందర్యానికి కూడా బెల్లం చాలా మంచిది. ప్రతిరోజూ కొద్దిగా బెల్లం తినడం వల్ల మొటిమలు తొలగిపోతాయి. బెల్లంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారికి బెల్లం ఔషధంగా పనిచేస్తుంది. మలబద్ధకం నివారించడానికి రాత్రి పడుకునే ముందు బెల్లం తినడం ఈ రోజు నుండే ప్రారంభించండి.

## తిన్న వెంటనే గ్రీన్ టీ తాగితే ప్రమాదంలో పడినట్లే



ప్రస్తుతం ఆరోగ్యం కోసం చాలామంది గ్రీన్ టీ తాగుతున్నారు. దీని రుచి కొంతమందికి నచ్చకపోయినా ప్రయోజనాల కోసం తాగడం మొదలుపెడుతున్నారు. కాగా ఈ టీ శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లను మేరుపరుస్తుంది. గ్రీన్ టీ తాగితే టైప్-2 డయాబెటిస్ సమస్య దూరమవుతుంది. అయితే కొంతమంది భోజనం చేసిన వెంటనే గ్రీన్ టీ తాగుతున్నారు. ప్రస్తుత జీవనశైలి కారణంగా చాలామంది అనారోగ్యం బారిన పడుతున్నారు. కాబట్టి అందరూ ఆరోగ్యంపై దృష్టిసారించాలి. ప్రస్తుతం ఆరోగ్యం కోసం చాలామంది గ్రీన్ టీ తాగుతున్నారు. దీని రుచి కొంతమందికి నచ్చకపోయినా ప్రయోజనాల కోసం తాగడం మొదలుపెడుతున్నారు. కాగా ఈ టీ శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లను మేరుపరుస్తుంది. గ్రీన్ టీలో ముఖ్యంగా కాటెచిన్లు అనే యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు కణాల నష్టం నుంచి రక్షించడానికి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి మొత్తం శ్రేయస్సును ప్రోత్సహించడానికి సహాయపడతాయి.మెదడు పనితీరు మెరుగుపడటం, బరువు నిర్వహణకు మద్దతు ఇవ్వడం మరియు గుండె ఆరోగ్యం మరియు చర్మంపై సానుకూల ప్రభావాలు వంటి కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు ఉన్నాయి. అయితే భోజనం చేసిన వెంటనే తాగితే మాత్రం సమస్యలు తప్పవు. దీని కారణంగా ఆరోగ్యకార పోషకాలను గ్రహించడం కష్టతరం మారుతుంది. పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉన్న గ్రీన్ టీ జీర్ణక్రియకు ఉపయోగపడినప్పటికి భోజనం చేసిన వెంటనే దీన్ని తీసుకోకూడదు. దీనిలోని కెఫిన్, టానిన్లు జీర్ణక్రియకు హాని కలిగించి అజీర్తికి కారణం అవుతాయి. కొంతమందికి ఉదయాన్నే ఏమి తినకుండా ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగడం అలవాటు. అయితే ఈ పద్ధతి శరీరానికి హాని కలిగిస్తుంది. ఖాళీ కడుపుతో దీన్ని తీసుకుంద వికారం పుడుతుంది. దీనిలో ఉన్న టానిన్లు కారణంగా కడుపులో యాసిడ్ పెరిగి కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలు వస్తాయి.

# నానబెట్టిన ధనియాల నీటిని రెగ్యులర్‌గా తాగండి



ప్రతి వంటింట్లోనూ కచ్చితంగా ఉండే మసాలా దినుసుల్లో ధనియాలు ఒకటి. ధనియాల పొడిని దాదాపు అన్ని వంటకాల్లో విరివిగా వాడుతుంటారు. వంటకు మంచి రుచిని అందించే ధనియాలు ఆరోగ్యానికి కూడా అంతే మేలు చేస్తాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి ధనియాలను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఆ మర్నాడు ఉదయాన్నే ఆ నీటిని తాగడం వల్ల రెట్టింపు ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా.? ఖాళీ కడుపుతో ఇలా నానబెట్టిన దనియాల నీళ్లు తాగటం వల్ల మెరుగైన జీర్ణక్రియను అందించడం నుంచి మరెన్నో ప్రయోజనాలు అందుతాయని ఆయుర్వేదం చెప్తోంది. ధనియాల్లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది రెటినాల్ హెల్త్‌కి సపోర్ట్ చేస్తుంది. దీంతో కంటి సమస్యలు దూరమవుతాయి. కంటి చూపు మెరుగవుతుంది. ధనియాల నీటిలో విటమిన్? ఎ, సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్?ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడుతుంది. రాత్రంతా నానబెట్టిన ధనియాల నీటిని పరగడుపునే తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్?లో ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. డయాబెటిస్ ఉన్నవారు ఈ నీటిని తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని చెబుతున్నారు. ధనియాల నీటిలో చెడు కొలెస్ట్రాల్?ను కంట్రోల్ చేసే లక్షణాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గట్ హెల్త్‌కి మంచి ప్రయోజనాలు అందిస్తుంది. మెరుగైన జీర్ణక్రియ సొంతమవుతుంది. కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. హెల్తీ గట్‌ని ప్రమోట్ చేస్తుంది. మెగ్నీషియం, కాల్షియం వంటి మినరల్స్ ధనియా నీటిలో ఉంటాయి. ఇవి బోన్స్ హెల్త్?ని ఇంప్రూవ్ చేస్తాయి. పోషకాల లోపాలను భర్తీ చేస్తాయి. ధనియవాటర్ ఇలా క్రమం తప్పకుండా తాగితే థైరాయిడ్ లక్షణాలు తగ్గుతాయి. 1 టేబుల్ స్పూన్ ధనియాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే తాగటం వల్ల థైరాయిడ్ నియంత్రణలో సాయపడుతుంది. అలాగే, ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని కాపాడే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి హెల్తీ స్కిన్?ని, మచ్చలు లేని చర్మాన్ని అందిస్తాయి. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్నవారు బరువు తగ్గే ప్రయత్నంలో ఈ ధనియాల నీరు తాగటం మంచి ఫలితాన్నిస్తుంది. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. ఇది శరీరంలోని కొవ్వుని కాలుస్తుంది. దీనిని రెగ్యులర్‌గా తాగితే శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోయి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది.


### ఐపీఎల్ హీరోను కాదని శార్దూల్‌కు కెప్టెన్సీ

# సీనియర్ల కథ ముగిసినట్టేనా..!



దేశవాళీ క్రికెట్ పండుగ(2025-26)కు సమయం సమీపిస్తున్న వేళ ఐపీఎల్‌లో విజయవంతమైన శ్రేయాస్ అయ్యర్ కు మరో షాక్. ప్లే ఆఫ్స్ కింగ్‌గా పేరొందిన అతడిని కాదని శార్దూల్ ఠాకూర్ ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు వెస్ట్ జోన్ సెలెక్టర్లు. శుక్రవారం పేస్ ఆల్‌రౌండర్ సారథిగా దులీప్ ట్రోఫీ కోసం 15మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. ఇందులో ముంబై ఆటగాళ్లే ఏడుగురు ఉండడం విశేషం.భారత భావి కెప్టెన్‌గా కితాబులందుకున్న అయ్యర్‌కు దులీప్ ట్రోఫీలో మాత్రం చుక్కెదురైంది. ఈ మధ్యే ముగిసిన ఐపీఎల్ పద్దెనిమిదో సీజన్‌లో తన నాయకత్వ పటిమతో పంజాబ్ కింగ్స్ ను ఫైనల్ చేర్చిన అతడికి వెస్ట్ జోన్ కెప్టెన్సీ దక్కలేదు. జాతీయ జట్టుకు దూరమై డొమిస్టిక్ క్రికెట్‌పైనే ఆశలు పెట్టుకున్న వెటరన్ ఆటగాళ్లు అజింక్యా రహానే, ఛతేశ్వర్ పూజారాలకు మాత్రం స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. సెలెక్టర్లు ఎంపిక చేసిన స్క్వాడ్‌లో అయ్యర్‌తో పాటు రుతురాజ్ గైక్వాడ్, యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ రంజీ వీరుడు సర్ఫరాజ్ ఖాన్ కూడా ఉన్నారు. ఆగస్టు 28న బెంగళూరు వేదికగా దులీప్ ట్రోఫీ ప్రారంభం కానుంది. గత సీజన్‌లో విజేతగా నిలిచిన సౌత్ జోన్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది.వెస్ట్ జోన్ స్క్వాడ్ : శార్దూల్ ఠాకూర్ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, ఆర్య దేశాయ్, హర్విక్ దేశాయ్, శ్రేయాస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, రుతురాజ్ గైక్వాడ్, జైమీత్ పటేల్, మనన్ హింగ్రజియా, సౌరభ్ నవాలే, షామ్స్ ములానీ, తనుష్ కొతియాన్, ధర్మేంద్రసిన్హ జడేజా, తుషార్ దేశ్‌పాండే, అర్జాన్ నగ్వసాలా.

# సచిన్, ధోనితో కలిసి బ్యాట్‌పట్టనున్న మెస్సీ..!



ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటినా ఆటగాడు లియోనెల్ మెస్సీ త్వరలో భారత్‌లోకి రానున్నాడు. ఈ పర్యటనలో ఫుల్‌బాల్ మ్యాచ్ కాకుండా బ్యాట్‌పట్టి బరిలోకి దిగబోతున్నాడు. టీమిండియా దిగ్గజ ప్లేయర్ సచిన్ టెండూల్కర్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని, స్టార్ ప్లేయర్ విరాట్‌తో కలిసి మ్యాచ్ ఆడనున్నాడు. డిసెంబర్ 14న ముంబయిలోని వాంఖడేలో సెవెన్-ఎ-సైడ్ క్రికెట్ గేమ్‌లో పాల్గొనున్నట్లు తెలుస్తున్నది. మెస్సీ డిసెంబర్ 13 నుంచి 15 ముంబయి, ఢిల్లీ, కోల్‌కతాలో అభిమానులను కలిసేందుకు ఈ ప్రమోషనల్ టూర్ ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. ఈ పర్యటనలో సాకర్ స్టార్ క్రికెట్ మ్యాచ్‌లో ఆడనున్నట్లు సమాచారం. మెస్సీ భారత్‌కు వస్తే ఇది రెండోసారి. ఇంతకు ముందు 2011లో తొలిసారిగా పర్యటించనున్నాడు. కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడియంలో వెనిజులాతో ఇంటర్‌నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పాల్గొన్నాడు. డిసెంబర్ 14న మెస్సీ వాంఖడేలో జరిగి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని.. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో సచిన్, ధోనీ, రోహిత్, విరాట్ తదితర క్రికెటర్ ప్లేయర్లతో కలిసి మ్యాచ్ ఆడే అవకాశం ఉందని ముంబయి క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) వర్గాలు వెల్లడించాయి. ఈవెంట్ కోసం గ్రౌండ్‌ను బుక్ చేసేందుకు ఒక ఏజెన్సీ ఇప్పటికే ఎంసీఏను సంప్రదించిందని.. షెడ్యూల్ ఖరారైతే త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి. కోల్‌కతాలో చిన్నారుల కోసం మెస్సీ ఫుట్‌బాల్ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నాడు. ఈడెన్ గార్డెన్స్‌లో మెస్సీ గౌరవార్థం '%+టూాు జఖూ%' మ్యాచ్‌కు ఏర్పాట్లు చేయబోతున్నట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. కేరళలో అక్టోబర్, నవంబర్‌లో అర్జెంటీనా జట్టు ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనున్నది. ఈ మేరకు అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్‌తో కేరళ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఈ మ్యాచ్ ప్రణాళికలను నిలిపివేసినట్లు సమాచారం.

## తెలుగు షట్లర్ తరుణ్ సంచలనం

### టాప్‌సీడ్‌కు షాక్.. క్వార్టర్స్‌కు చేరిక



సాత్విక్ జోడీ ముందంజ.. మకావు ఓపెన్ మకావు ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో తెలుగు షట్లర్ తరుణ్ మన్నేపల్లి సంచలనం సృష్టించాడు. టాప్‌సీడ్ లీ చుక్ యుకి షాక్ ఇచ్చి క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకు పోయాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్‌లో రెండో రౌండ్‌లో తరుణ్ 19-21, 21-14, 22-20తో వరల్డ్ నెం. 15 లీ (హాంకాంగ్)పై విజయం సాధించాడు. మరో మ్యాచ్‌లో లక్ష్యసేన్ 21-14, 14-21, 21-17 వార్డోయోపై నెగ్గి క్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్/చిరాగ్ జంట 10-21, 22-20, 21-16తో కుమగాయ్/నిషి (జపాన్) జోడీపై గెలుపొంది రౌండ్-8కి చేరింది. అలాగే సాయిప్రతీక్ /కృష్ణమూర్తి రాయ్ జంట 21-18, 21-18తో జునైద్/రాయ్ కింగ్ (మలేసియా) ద్వయంపై నెగ్గి క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశించింది. ఆయుష్ షెట్టి 18-21, 16-21తో జస్టిన్ హెూ (మలేసియా) చేతిలో ఓడాడు. మిక్సడ్ డబుల్స్‌లో ఐదో సీడ్ భారత ద్వయం ధ్రువ్ కపిల/తనీషా క్రాస్టో 21-19, 13-21, 18-21తో మలేసియా జోడీ జిమ్మీ వాంగ్/లీ నీ జింగ్ చేతిలో పరాజయంతో టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## సన్‌రైజర్స్‌ను వీడే ప్రసక్తి లేదు



సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) జట్టుతో ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్‌ది విడదీయరాని బంధం. 2024 ఐపీఎల్ సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్ ఫైనల్‌కు చేరడంలో నితీశ్‌ది కీలక పాత్ర. ఆ సీజన్ 13 మ్యాచ్‌ల్లో దాదాపు 143 స్ట్రయిక్‌రేట్‌తో రెండు హాఫ్ సెంచరీలు సహా నితీశ్ 303 పరుగులు కొల్లగొట్టాడు. అలాగే బౌలింగ్‌లోనూ రాణించి మూడు వికెట్లు పడగొట్టాడు. ఇక..సీన్ కట్ చేస్తే..ఎసఆర్‌హెచ్‌ను నితీశ్ వీడనున్నాడని కొద్ది రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 2026 సీజన్‌కు ముందు అతడు కొత్త జట్టుతో చేరనున్నాడని పేర్కొన్నాయి. ఎట్టకేలకు ఈ వార్తలపై నితీశ్ పెదవి విప్పాడు. 'నేను సన్‌రైజర్స్‌ను వీడనున్నాననే వార్తలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. ఎస్‌ఆర్‌హెచ్‌తో నా బంధం నమ్మకం, గౌరవంతో కూడినది. అందువల్ల నేను ఎప్పుడూ ఆ జట్టుతోనే కొనసాగుతా' అని ఎక్స్‌లో పేర్కొన్నాడు.

# రెగెట్టా పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



యాచ్‌క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన టీసాన్ యూత్ ఓపెన్ రెగెట్టా పోటీల్లో బీసీ గురుకుల సొసైటీకి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. జాతీయ స్థాయిలో నిలిచిన విద్యార్థి అక్షర, ఆప్టిమిస్ట్ మెయిన్ ఫ్లీట్ విభాగంలో శిరీష, హనుమంతు వెండి, కాంస్య పతకాలను సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యదర్శి శ్రీధర్, గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, సంయుక్త కార్యదర్శి తిరుపతి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# భారత క్రికెటర్ దెబ్బకు మ్యాచ్ వన్‌సైడ్ అయిపోయింది...




భారత అండర్-19 జట్టు మాజీ కెప్టెన్ యష్ ధుల్ 2025 ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (%ణూా% 2025)లో తన తొలి సెంచరీ సాధించాడు. ఈ ఎడిషన్‌లో సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా అతను నిలిచాడు.సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ తరఫున ఆడే ధుల్ 2025 రెండో మ్యాచ్‌లో 56 బంతుల్లో 101 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. యష్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో

నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 15 బంతులు మిగిలి ఉండగానే సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 2025లో రెండవ మ్యాచ్ సెంట్రల్ ఢిల్లీ కింగ్స్, నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్ మధ్య ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ ఓపెనర్ యష్ ధుల్ అద్భుతమైన సెంచరీ సాధించి తన జట్టును విజయపథంలో నడిపించాడు. అతను కేవలం 56 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 180 స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 101 పరుగులు చేశాడు. యష్ ధుల్ టీం ఇండియా తరపున అండర్-19 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతని కెప్టెన్సీలో, టీం ఇండియా 2022లో అండర్-19 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. దీనితో పాటు అతను 2023లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కూడా ఆడాడు.ఇప్పుడు అతను %ణూా% రెండవ సీజన్‌లో సెంచరీ సాధించడం ద్వారా మంచి ఆరంభం చేశాడు. %ణూా% 2025 లో జరిగిన రెండవ మ్యాచ్ లో సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. నార్త్ ఢిల్లీ ఓపెనర్ సార్థక్ రంజన్ 60 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 82 పరుగులు చేశాడు. అతనితో పాటు, అర్నవ్ బగ్గా 43 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 67 పరుగులు చేశాడు. ఈ ఇద్దరు బ్యాట్స్ మెన్ తప్ప, ఏ బ్యాట్స్ మెన్ కూడా రెండంకెల స్కోరును చేరుకోలేకపోయారు. సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ తరపున మోని గ్రేవాల్, గవిష్ ఖురానా తలా రెండు వికెట్లు పడగొట్టారు. సిమర్జిత్ సింగ్, తేజస్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.175 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ జట్టు ఓపెనర్ యశ్ ధుల్ తో కలిసి మంచి ఆరంభాన్ని ఇచ్చింది. యశ్ తో పాటు, యుగల్ సైని 24 బంతుల్లో 5 ఫోర్లతో 36 పరుగులు చేశాడు. అతనితో పాటు, కెప్టెన్ జాంటీ సిద్ధు 19 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ తో అజేయంగా 23 పరుగులు చేశాడు. ఈ విధంగా, సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ 17.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని చేరుకుంది. నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్ తరపున కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లుహొపడగొట్టాడు

# నాలుగు సినిమాలతో అలరించనుంది




అందాల తార జాన్వీ కపూర్ హిందీతో పాటు తెలుగులోనూ పలు సినిమాలు చేస్తోంది. అవన్నీ ఇప్పుడు వరుసగా విడుదల డేట్స్ ఫిక్స్ చేసుకుంటున్నాయి. నిజానికి ఈ నెలలోనే ఆమె నటించిన బాలీవుడ్ చిత్రం పరమ్ సుందరి విడుదల కావాలి. కానీ చివరి నిమిషంలో వాయిదా పడింది. వచ్చే నెల విడుదల అయ్యే అవకాశం ఉంది. అక్టోబర్‌లో మరో సినిమా రానుంది. కరణ్ జోహార్ నిర్మిస్తోన్న సన్నీ సంస్కారికీ తులసి కుమారి సినిమా దసరా కానుకగా అక్టోబర్ 2న విడుదల కానుంది. తాజాగా నిర్మాణ సంస్థ రిలీజ్ డేట్ ని ప్రకటించింది. డిసెంబర్ లో హెూంబౌండ్ సినిమా విడుదల కానుంది. ఇది ఇప్పటికే కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శితమై ఆకట్టుకుంది. ఆమె నటిస్తున్న బడా తెలుగు చిత్రం పెద్ది. రామ్ చరణ్‌తో ఆమె నటిస్తోన్న మొదటి మూవీ. షూటింగ్ జరుగుతోంది. మార్చి 27, 2026న విడుదల కానుంది పెద్ది. మొత్తంగా ఈ భామ నుంచి వరుసగా నాలుగు సినిమాలు విడుదల కానున్నాయి.

# ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి




కేంద్ర ప్రభుత్వం 71 వ నేషనల్ ఫిల్మ్ అవార్డులను ప్రకటించింది. ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి జాతీయ అవార్డును అందుకుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీలీల కీలక పాత్రలో నటించగా.. కాజల్ హీరోయిన్ గా నటించింది. 2023 లో రిలీజ్ అయినా ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ సినిమా ఎన్నో అవార్డులను అందుకుంది. నేలకొండ భగవంత్ కేసరిగా బాలయ్య నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఈ సినిమాలో చూపించిన గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ అనే పాయింట్ ప్రతి ఒక్క తల్లిదండ్రులకు ఒక గుణపాఠం గా చూపించింది. ఇక ఈ విషయం తెలియడంతో నందమూరి ఫ్యాన్స్ సంబురాలు మొదలుపెట్టారు. ఈ ఏడాదిలోనే బాలయ్యకు పద్మభూషణ్ వరించింది. ఆ ఆనందంలో ఉన్నప్పుడే మరో జాతీయ అవార్డును ఆయన సినిమాకు రావడం హర్షించదగ్గ విషయమని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# బాలీవుడ్ సూపర్ స్టార్లకు బిగ్ షాక్



ఆమిర్ ఖాన్.. బాలీవుడ్ చరిత్రలోనే బిగ్గెస్ట్ సూపర్ స్టార్లలో ఒకడు. లగాన్, రంగ్ దె బసంతి, 3 ఇడియట్స్, పీకే, దంగల్ లాంటి ఇండస్ట్రీ హిట్లు ఇచ్చిన హీరో అతను. కానీ తన చివరి రెండు చిత్రాలకు వచ్చిన ఓపెనింగ్స్ నామమాత్రం. 'లాల్ సింగ్ చడ్డా'కు తొలి రోజు ఆక్యుపెన్సీలు లేక షోలు క్యాన్సిల్ చేసిన పరిస్థితి. ఆయన కొత్త సినిమా 'సితారే జమీన్ పర్' కూడా ఓ మోస్తరు వసూళ్లతో సరిపెట్టుకుంది. ఇక సల్మాన్ ఖాన్ పరిస్థితి చాలా ఏళ్ల నుంచి ఘోరంగా ఉంది. క్రమంగా ఆయన సినిమాలకు ఓపెనింగ్స్ పడిపోతున్నాయి. తన చివరి చిత్రం 'సికందర్' దారుణ పరాభవాన్ని చవిచూసింది. షారుఖ్ ఖాన్ 'పఠాన్', 'జవాన్', 'డంకి' సినిమాలతో పుంజుకున్నాడు కానీ.. అంతకుముందు చేదు అనుభవాలు ఎదుర్కొన్నాడు. తర్వాతి సినిమా సంగతేంటో చూడాలి. అక్షయ్ కుమార్ పరిస్థితి కూడా ఏమంత గొప్పగా లేదు. ఇలాంటి టాప్ స్టార్ల సినిమాలకు హైప్ క్రియేట్ కావడం, ఓపెనింగ్స్ రావడం గగనంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త హీరో హీరోయిన్లు నటించిన 'సైయారా' అనే చిన్న సినిమా బాక్సాఫీస్ దగ్గర రేపుతున్న సంచలనం చూసి ట్రేడ్ పండిట్లు షాకవుతున్నారు. మంచి ప్రోమోలు, పాటలతో రిలీజ్ ముంగిట ఎవ్వరూ ఊహించని స్థాయిలో హైప్ తెచ్చుకున్న ఈ సినిమాకు తొలి రోజు వసూళ్లు

# కాంతారని తక్కువ అంచనా వేయొద్దు



రకరకాల అవాంతరాలు, అడ్డంకులు, యూనిట్ సభ్యుల హఠాన్మరణాలతో ఉక్కిరిబిక్కిరి అయిన కాంతార ఏ లెజెండ్ చాప్టర్ 1 షూటింగ్ అయిపోయింది. ఈ మేరకు అధికారిక మేకింగ్ వీడియోతో హీరో కం దర్శకుడు రిషబ్ శెట్టి దీన్ని ప్రకటించేశారు. ఏమైనా వాయిదా పడుతుందేమోననే ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేశారు. హెూంబాలే ఫిలిమ్స్ బ్యానర్ మీద అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిన ఈ ప్యాన్ ఇండియా మూవీ మేకింగ్ వీడియో చూస్తే షాక్ తినడం ఖాయం. గొప్ప విజువల్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతున్న గ్యారెంటీని రెండు నిమిషాల వీడియోలోని ప్రతి ఫ్రేమ్ లో ఇచ్చారు. ఇందులో కంటెంట్ సంగతి పక్కనపెడితే కాంతార పోటీని తక్కువంచనా వేసిన ఎవరైనా ఇప్పుడు ఆలోచించుకోక తప్పదనేలా ఉంది. పేరుకి డబ్బింగ్ లా కనిపిస్తున్నప్పటికీ తెలుగులోనూ కాంతారకి కెజిఎఫ్ రేంజ్ లో సీక్వెల్ హైప్ ఉంది. ఎందుకంటే మొదటి భాగం ఎలాంటి అంచనాలు లేకుండా రెండు వారాలు ఆలస్యంగా రిలీజైనా నలభై కోట్లకు పైగా కలెక్షన్లు తెచ్చింది. దీంతో ఈసారి అంతకు మించి వసూలు చేస్తుందనే ధీమా బిజినెస్ వర్గాల్లో ఉంది. అక్టోబర్ 2 ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న కాంతార ఏ లెజెండ్ చాప్టర్ మీద అన్ని భాషలు కలిపి రెండు వందల కోట్లకు పైగానే బిజినెస్ జరిగేలా ఉంది. ఇక పోటీ విషయానికి వస్తే అక్టోబర్ 1 ధనుష్ ఇడ్లి కడాయ్ వస్తుంది. దానికన్నా వారం ముందు పవన్ కళ్యాణ్ ఓజి, బాలకృష్ణ అఖండ 2లో ఉన్నాయి కనక వెంటనే వారం గ్యాప్ లో కొత్త సినిమాలు రిలీజ్ చేసేందుకు టాలీవుడ్ నిర్మాతలు సాహసించడం లేదు. సో కాంతారకు ఓపెన్ గ్రౌండ్ ఉంటుంది.

# శ్రీలీల ఫ్యాన్స్ హర్టు



తొలి సినిమా ఫట్టయితే హీరో హీరోయిన్ల కెరీర్లు ముందుకు సాగడం కొంచెం కష్టమవుతుంది. కానీ కొన్ని సినిమాలు ఫెయిలైనా.. అందులో ఆర్టిస్టులకు పేరొచ్చి అవకాశాలు వరుస కడుతుంటాయి. ఇలాంటి అదృష్టమే దక్కింది శ్రీలీలకు. కన్నడనాట పుట్టి పెరిగిన ఈ తెలుగమ్మాయి.. 'పెళ్ళిసందడి' చిత్రంతో టాలీవుడ్లోకి అడుగు పెట్టింది. ఆ సినిమా నిరాశపరిచినా.. శ్రీలీల తన అందం, డ్యాన్సులతో యువతను ఆకట్టుకోవడంతో అవకాశాలకు లోటు లేకపోయింది. చూస్తుండగానే స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఐతే ఇప్పటిదాకా చేసిన చిత్రాల్లో శ్రీలీల గ్లామరస్‌గా కనిపించింది కానీ.. హద్దులు దాటేమీ అందాలు ఆరబోయలేదు. క్యూట్‌గా అనిపించే శ్రీలీల లాంటి వాళ్లు అతిగా ఎక్స్‌పోజింగ్ చేసినా, బోల్డ్ సీన్లలో నటించినా అంత బాగుండదు అనే అభిప్రాయం ఉంది. కానీ తన కొత్త చిత్రంలో మాత్రం శ్రీలీల బోర్డర్ దాటేసిందని తన ఫ్యాన్స్ ఫీలయిపోతున్నారు. కర్ణాటక రాజకీయ నాయకుడు గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి హీరోగా పరిచయం అయిన 'జూనియర్'లో శ్రీలీల కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే. శ్రీలీల ఇప్పుడున్న రేంజికి ఒక కొత్త హీరో సినిమాలో కథానాయికగా నటించడం ఒకింత ఆశ్చర్యం కలిగించే విషయమే. ఐతే భారీ పారితోషకం ఇచ్చి ఆమెను సినిమాకు ఒప్పించారు. కానీ ఈ సినిమాలో శ్రీలీలది మరీ మొక్కుబడిగా సాగే పాత్ర. కేవలం పాటల కోసం మాత్రమే ఆ క్యారెక్టర్ ఉపయోగపడింది. ఇది ఆమె ఫ్యాన్స్‌కు రుచించలేదు. పైగా 'వైరల్ వయ్యారి' పాటలో శ్రీలీల అప్పీయరెన్స్, హీరో ఆమెతో హద్దులు దాటి చేసిన రొమాన్స్ పట్ల సోషల్ మీడియాలో ఆమె అభిమానుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com